# లక్ష్యం దిశగా అడుగులు వేయాలి

- వేసవి క్రీడా శిబిరన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
- మహబూబాబాద్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ మంకిడి ఎర్రయ్య
- గిరిజన విద్యార్థులకు ప్రత్యేకంగా 15 రోజుల క్రీడా వేసవి శిబిరం ప్రారంభం





వివరాలు 2లో

సుఫల అక్షరం
www.aksharamtelugudaily.com
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
శుక్రవారం 17, మే 2024 పేజీలు : 4

## ముస్లిం సమాజంలో
# సంస్కరణలు అవసరం

- ఇస్లామిక్ సదస్సులో విద్య ప్రాముఖ్యత పై ఫోకస్ పెట్టాలి.
- ఇఫ్తార్ విందులు వద్దు, బదులుగా ల్యాప్ ట్యాప్' లు ఇవ్వండి

2లో..



**ముస్లింలు తమకు తాము గిరి గీసుకుని** అందులో జీవించడానికి అలవాటు పడిపోయారా.! లేక అలా జీవించడానికి అలవాటు చేశారా !.అనే విషయాన్ని నిశితంగా పరిశీలిస్తే ఎన్నో ఆశ్చర్య కర విషయాలు వెలుగులోకి వస్తాయి, రాజకీయంగా ముస్లిం సమాజంలోని ఐక్యత ను టార్గెట్ చేసి విభజించడం,ఆ కుట్రకు ముస్లిం లు బలయిపోవడం చాలా సునాయాసంగా జరిగి పోయింది. ముస్లిం సమాజం లో ఒకప్పుడు ఉన్న ఐక్యత ఇప్పుడు చాలా వరకు లేదని చెప్పవచ్చు.ఇదంతా ఒక్క రోజు లో జరుగ లేధు.ఓ పద్దతిగా వ్యూహ ప్రణాలికలో ముస్లిం సమాజం ఇరుక్కు పోయింది. దీని వెనుక ఎన్నో కారణాలు ఉన్నాయి. సమాజ అవగాహన లేక, చదువు ప్రాముఖ్యత తెలియని తల్లి తండ్రులు, పేదరికంలో రెక్కాడితే గాని డొక్కాడని జీవితాలు, సమాజం లో సహజంగా ఎలా ఎదగాలి అని నేర్పడం కంటే జన్నత్ లో ఎలా ప్రవేశించాలి ? అనే విషయం పైనే ఎక్కువ ఫోకస్ చేసే మిడీ మిడీ మత గ్యాణపు ముల్లాలు, ఇలా ప్రతి ఒక్కరూ తమ తమ పరిధి లో చేసిన తప్పు కు పర్యవసానంగా వీరు మరింత వెనక్కి నెట్టి వేయ బడ్డారు. వీరికి పర లోక జీవితం గురించి భాషణలు ఇచ్చే వారే ఎక్కువ కానీ ,సామాజిక అవసరాల కోసం చదువు ఎంత ముఖ్యమో వివరించే సరైన ఫ్లోట్ ఫామ్ లేధు. ఇస్తేమా' పేరు తో జరిగే సదస్సులో స్వర్గానికి వెళ్ళే దారులు,చరిత్ర లో కలిసి పోయిన మహనీయుల జీవితాలు, గురించి వివరిస్తారే కానీ , విద్య ప్రాముఖ్యత పై ఫోకస్ చేసిన దాఖలాలు చాలా తక్కువ. ప్రతి శుక్రవారం జరిగే జుమా సదస్సు లో కనీసం రెండు నిముషాలు ముఖ్యంగా బాలికల విద్య ప్రాముఖ్యత ను వివరించలేక పోవడం సామాజిక అవహాహన లోపం. ప్రస్తుత సమాజంలో ఇతర సామాజిక వర్గాలతో పోలిస్తే ముస్లింలు చాలా వెనుకబడి, దారిద్ర రేఖా కు కిందికి దిగజారి పోతున్నారు. అధి చాల స్పష్టంగా కనబడుతుంది కూడ. పంచర్ షాపులు,పాన్ షాపులు,పండ్ల బండి.లాంటి వ్యాపారాల్లో ఎక్కువగా ముస్లిం యువకులు కనబడుతున్నారు.

• సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా ) అక్షరం న్యూస్



## వరంగల్-ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక ఏర్పాట్లను
# వేగవంతం చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్**



**ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్):** వరంగల్-ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక ఏర్పాట్లు వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో పోలింగ్ అధికారుల నియామకం, ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ ఏ నెల 27న, కౌంటింగ్ జూన్ 5న ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ కు పోలింగ్ సిబ్బంది నియామకం చేయాలన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 118 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుచేస్తున్నట్లు ఆయన అన్నారు. 142 మంది పివోలు, 142 మంది ఏపీవోలు, 284 మంది ఓపిఓ లు అవసరం ఉన్నట్లు, ఈ దిశగా సిబ్బంది ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను పోలింగ్ విధులకు నియమించాలన్నారు. పోలింగ్ సిబ్బంది కి శిక్షణ కు ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం ఏఆర్వో లతో సమావేశమై ఏర్పాట్ల గురించి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికలు కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్నందున ఏ దశలోనూ తప్పిదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 83879 మంది పట్టభద్రుల ఓటర్లు నమోదుకాగా, ఇందులో 50676 మంది పురుషులు, 33199 మంది మహిళలు, 4 గురు ట్రాన్సజెండర్లు ఉన్నారన్నారు. రిజర్వ్ తో కలుపుకొని 129 బ్యాలెట్ బాక్సులు అవసరం ఉందని ఆయన తెలిపారు. 15 ఫ్లయింగ్ స్క్వాడ్, 24 ఎంసిసి, 24 ప్రత్యేక వీడియో బృందాల ఏర్పాటుచేసి, నిఘా పకడ్బందీగా చేపట్టాలన్నారు. సెక్టార్ అధికారుల నియామకం పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ఆర్డీవోలు, తహశీల్దార్లు సందర్శన చేసి, వసతుల కల్పన చూడాలన్నారు. బ్యాలెట్ పత్రాల తనిఖీకి బృందం పోలీస్ గార్డ్ తో వెళ్లి తీసుకొని రావాలన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ ఎంతో ముఖ్యమని, ఓటరుకు తమ ఓటుహక్కు ఎక్కడ ఉందో తెలియాలని, కావున 100 శాతం

మిగతా2 లో..

## వేరువేరు సంఘటనలో పిడుగుపాటుతో
# ఇద్దరు రైతుల మృతి

**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో గురువారం రోజున వేరువేరు సంఘటనలో పిడుగుపడి ఇద్దరు రైతులు మృతి చెందారు. తంగళ్ళపల్లి మండలం ఇందిరా నగర్ గ్రామానికి చెందిన రుద్రారపు చంద్రయ్య, వేములవాడ మండలం షాద్రాజ్ పల్లి గ్రామానికి చెందిన కంబాల శ్రీనివాస్ వీరు వారి పొలాల వద్ద పనిచేస్తుండగా పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందడంతో వారి కుటుంబాలు బోరున విలపించారు. షాత్రాజ్ పల్లెలో మరో నలుగురు గాయలు కాగా వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.





# ముస్లిం సమాజంలో సంస్కరణలు అవసరం

(మొదటి పేజీ తరువాయి)

ఈ చిన్న చిన్న వృత్తులతో కుటుంభ అవసరాలు తీరుస్తూ వారి పిల్లలను మంచి విద్యా వంతులుగా తీర్చిదిద్దడం సాద్యమా !దీనికి తోడు వీరికి సరైన నాయకత్వం లేక పోవడం. నాయకులు గా చెలామణి అయ్యే మత పెద్దలు స్వలాభం, కోసమే పాకులాడటం తప్ప ముస్లింల కోసం కొత్తగా చేసింది ఏమి లేధు,ముస్లింల రాజకీయం కేవలం మసీదు చుట్టూ తిరుగుతూ ఉండడం భాధకరం. ముస్లింలకు కేవలం ఇఫ్తార్ విందులు ఇస్తే సరి పోతుందనే భావన రాజకీయ నాయకుల్లో ఇమిడి ఉంది. కేవలం ఇఫ్తార్ విందు కోసం తప్ప నాయకులు గాని, ఇతర సామాజిక వర్గానికి చెందిన వారు గాని మస్జిదులకు ఆహ్వానించరు. నాయకులతో ముస్లిం సమాజ సమస్యల పరిష్కారం కోసం అడిగిన దాఖలాలు చాలా తక్కువ.మస్జిద్ కు వచ్చిన నాయకులతో ఫోటో లు దిగడం కోసం పోటీ పడుతున్న శ్రద్ద వారి సమస్యలను ఏకరువు పెట్టడం లో ఉండధు. ఒక వేళ విద్యావంతులైన ముస్లిం యువత ముందుకు వచ్చినా, వారిని ముందుకు సాగనీయకుండా స్వంత వర్గం నుంచే వ్యతిరేకత ఎదురవుతుంది. కారణం గ్రామ పట్టణాల మసీదుల పై తమ పట్టు ఉండాలని, ముస్లింలలోనే ఓ తెగ తమ పెద్దరికాన్ని నిలుపుకునే పద్దతులు ఇంకా సాగుతున్నాయంటే అతిశయోక్తి కాదేమో ! రాజకీయ నేతలను కేవలం రంజాన్, ఇఫ్తార్ పార్టీల్లో ఆహ్వానించడం మాని, వీలయిన ప్రతి సారి పట్టణం లోని విద్యావంతులను , సమాజ పెద్దలను మజీదులకు ఆహ్వానించాలి, తద్వారా మజీద్ ల్లో మదర్శల్లో ఏమి జరుగుతుందో సామాన్య పౌరులకు అర్థం అవుతుంది,మతం పేరిట ద్వేష పూరిత ప్రచారం చేసే వారికి ఇదొక సమాధానంగా ఉంటుంది. మజీదుల్లో జరిగే ప్రతి చిన్న పెద్ద కార్య క్రమానికి గ్రామ / పట్టణ పెద్దలను కానీ, పౌరులను గాని పిలువాలనే మార్పు అవసరం.



మిడి,మిడి,గ్యానం తో తమకు తామే ఫత్వాలు విధించుకుంటూ,సంకుచితంగా ప్రవర్తించడం మానేయ్యాలి. ముస్లిమేతరుల్లో ఇస్లాం పట్ల అనేక అపార్థాలు విపరీతంగా పెరిగి పోతున్నాయి.కొన్ని రాజకీయ శక్తులు కేవలం మతం అనే ఆయుధం తో తప్పుడు ప్రచారాలు చేస్తుంటే, జనాల్లో అలాంటి అవాస్తవిక , కల్పిత దుష్ప్రచారాలను తిప్పి కొట్టేందుకు తమ నడవడిక తో పాటు కొన్ని మూల పద్దతులను మార్చుకోవాల్సిన అవసరం ఉంది. కేవలం ఉర్దు భాష కె పరిమితం కాకుండా ఆంగ్ల,తెలుగు భాష ల పై పట్టు సాధించాలి, భాష పై పటుత్వం ఉంటే అభివృద్ధి త్వరగా జరుగుతుంది. ముస్లిం సమాజం విస్తృత స్థాయిలో తమ పరిధిలో ఉన్న తమ ముస్లిమేతర మిత్రులను మసీదులు, మదర్సాలకు ఆహ్వానించాలి. అక్కడ ఏమి జరుగుతుందో వారికి అర్థం అవుతుంది. మసీదుల్లో, మదర్సాలలో ఉగ్రవాదం నూరిపోస్తారని,కేవలం ముస్లిమేతరుల గురించీ కేవలం ద్వేషం నేర్పుతుంటారని చేస్తున్న దుష్ప్రచారాలకు సామన్య ప్రజలకు వాస్తవాలు తెలిసేలే స్థానికంగా మార్పు అవసరం. మానవాళికి ఇస్లాం ఇస్తున్న సందేశం , ముస్లిం సమాజం చేస్తున్న నమాజ్, బీద, ధనిక,హొదా లకు అతీతంగా ఎలాంటి భేదాలు లేకుండా అందరూ ఒకే వరుసలో నిలబడి నమాజు చదువడం,ఇస్లాం సందేశాన్ని కేవలం కొన్ని పుస్తకాలు పంచి ప్రభావితం చేయలేం, వాస్తవికరణ అవసరం.

మజీదుల్లో,మదర్సాల్లో ఉగ్రవాద శిక్షణ ఇస్తారనే ప్రచారాన్ని ముస్లిమేతర మిత్రులను మసీదు ల్లోకి ఆహ్వానిచడం ద్వారా అపోహలను తొలగించవచ్చు.ముస్లిం సమాజం సంఘటితం కావల్సిన అవసరం ఉంది అందుకు వారు ముందుగా తమ లో ఏకత్వం సాధించాలి. కొందరికి అర్థం కానీ ఉర్దూ భాష ను ప్రోత్సహించి ముస్లిం సమాజం తమ వర్గం లోని కొన్ని దళిత ముస్లిం లను దూరం చేసుకుంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం,చిరు వ్యాపారాలు చేసుకునే పెద ముస్లిం లకు ఉర్దు అంతగా రాదు, రోజంతా తెలుగు లో నే సంభాషించడం తో వారి ఉర్దు భాష ప్రావీణ్యం చాల బలహీనంగా ఉంటుంది, అందుకు కొంత మంధి సంకుచిత దొరని తో వారిని రెండో శ్రేణి ముస్లిం లు గా చూడటంతో వారు ముస్లిం సమాజానికి దూరం అవుతున్నారు. భాష అనేది మతం తో సంబంధం లేని విషయం , మతం , వ్యక్తిగత మనోగతం, మతానికి భాష కు లింకు పెట్టి చూడటం మూర?త్వం. ఎలాంటి మూడత్వాన్ని సరిదిద్దు కోవాల్సిన అవసరం ఉంది.మారుతున్న సమయానికి అనుగుణంగా ముస్లిం లు తమ లో మార్పు తీసుకు రావడం చాలా అవసరం. ముస్లిం సమాజం లో పేరుకు పోతున్న ఈ మూర? ప్రవృత్తి మొత్తం ముస్లిం సమాజాన్ని వెనక్కి నెట్టి వేస్తుంది. అయినా వెనుకుబాటు తనానికి అలవాటు పడుతున్నారే గాని తమ లో సంస్కరణలను అంగీకరించ లేక పోతున్నారు,ఇలాంటి పరిస్తితుల్లో ముస్లిం సమాజం ఎలా అభివృద్ధి చెందుతుంది.? ఎవరో వస్తారు తమ సమస్యలను తీరుస్తారని పడిగాపులు ఇంకా ఎన్నాళ్లు.! ఇస్లాంలో విద్య కు ఎక్కువ ప్రాధాన్యత ఉంది. సంఘర్షించి, సాధించాలని బోధించింది. ముస్లిం సమాజం మూడత్వపు మూర?త్వం నుంచి వెలుగులోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మావోయిస్టు పార్టీ నిర్మూలన పేరుతో ఆదివాసీలపై జరుగుతున్న దాడులను ఖండించాలి

**- బికేఎస్ఆర్ డివిజన్ కార్యదర్శి ఆజాద్**

**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ మే 16:** కేంద్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఆపరేషన్ కగార్ దాడి విప్లవ ప్రతిఘాతుక సూరజ్ కుండ్ వ్యూహాత్మక దాడిలో బాగామే ఆపరేషన్ కగార్ అని బి కే ఏ ఎస్ ఆర్ డివిజన్ కార్యదర్శి ఆజాద్ పేరిట గురువారం నాడు పత్రికలకు లేఖను విడుదల చేశారు. ప్రజాహిత సంఘాలపై ప్రభుత్వం కన్ను వేసి వాటి ప్రతి కార్యక్రమంపై నిఘా ఉంచి వాటిలోని చురుకైన నాయకులపై సంస్థలు పై వేధింపులు కొనసాగిస్తున్నాయి. కేంద్రం లో మోడీ అధికారం లో వచ్చినప్పటి నుండి గడిచిన కాలం లో ఆదివాసి ప్రజలు తమ రాజ్యాంగ బద్ధ హక్కుల కోసం ఉద్యమించగా 10 వేల మంది ఆదివాసీలపై దేశద్రోహం చట్టాన్ని అమలు చేశారు. అక్కడ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను పలు నిజ నిర్ధారణ కమిటీలు దర్యాప్తు జరిపి పోలీసుల దాష్టికాన్ని ఖండించిన విషయం విధితమే. గెరిల్లా దళాలలో పార్టీ శ్రేణులలో పనిచేస్తున్న కార్య కర్తల కుటుంబాలపై పోలీసులు తీవ్రమైన ఒత్తిడి పెంచుతూ వారిని లొంగదిసుకోవడానికి పార్టీలలో కోవర్టులుగా మార్చు కోవడానికి అత్యంత మోసపూరిత కుట్రలకు పాల్ప డుతూ ప్రలోభాలకు పూనుకుంటున్నారు. తుపాకులు డబ్బు లతో పారిపోయి వచ్చి తమ వద్ద సరెండర్ కావాలని చెబుతున్నారు. ఆదివాసి త్యాగాలతో రక్తసిక్తమవుతున్న అడవులలో ప్రభుత్వాలు రహదారులు వేస్తూ అడవులను ఖాకీమయం చేసి అపారమైన ప్రకృతి వనరులను తరలిస్తున్నారు. అడవుల్లో ఆదివాసి హక్కులను హుళక్కి చేస్తూ కొత్త చట్టాలను రూపొంది చూస్తున్నాయి. రాష్ట్రం లో ఆదివాసి ముఖ్యమైన మంత్రులు ఉన్నప్పటికీ ఆదివాసి కి న్యాయం జరగడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో నిస్సహాయులైన ఆదివాసి ప్రజలను పీడిత ప్రజల వెంట మేమున్నాం మంటూ ఈ దేశం గొంతెత్తి నినాదించాల్సిన తరుణం ఇది.సంవత్స రాలు గా పైగా



ఆదివాసి ప్రజలపై ఇప్పుడు కగార్ దాడితో ఎడతెరిపిలేని సైనిక దాడులకు గురవుతున్న ప్రజలు రాజ్యాంగ బద్ధ హక్కులను కాపాడడానికి హక్కుల సంఘాలు మరింత చొరవతో చురుగ్గా పనిచేసి అక్కడ ప్రజలకు రక్షణగా నిలవాలని కోరుకుంటున్నాం . అక్కడ ఏర్పా టు చేస్తున్న పోలీసు క్యాంపు లను తక్షణం ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ప్రజలు డిమాండ్ చేయాలి. ఆదివాసి ప్రజలపై చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా మహిళా సంఘాలు పోరాడాలని పిలుపునిస్తున్నాం . ఈ కగార్ దాడికి వ్యతిరేకం గా అక్క డి ప్రజలపై తప్పుడు కేసులు ఉపసంహరించుకునేలా హక్కు ల సంఘాలకు పోరాడాలని కోరుకుంటున్నాం . దేశవ్యాప్తంగా పోరాడుతున్న ప్రజలకు అండగా నిలుస్తూ తమ సంఘీభావ ఉద్యమాలు నిర్మించాల్సిందిగా కార్మిక కర్షక విద్యార్థి మేధావి మహిళా సంఘాలకు పిలుపునిస్తున్నాం . కగార్ దాడిలో భాగంగా ప్రజలపై అత్యంత క్రూరమైన దాడి చేస్తున్న ప్రభుత్వా నికి వ్యతిరేకం గా పోరాడాలని పిలుపునిస్తున్నాం . మావోయిస్టు పార్టీ నిర్మూలన పేరుతో బస్తర్ లో ఆదివాసీలపై జరుగుతున్న దాడులను ఖండించండి. మూడున్నర నెలల కాలంలో ప్రభుత్వ భద్రత బలగాలు అర్థ సైనిక బలగాలతో 103 మందిని పొట్టన పెట్టుకున్నా యి. వారిలో 60 మం ది ఆదివాసి మహిళలు పిల్లలు వృద్ధులు ఉన్నారు. బిజెపి ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా దేశాన్ని శాసిస్తూ కోర్టులను జైళ్ళ ను సి బి ఉపా (%ఖూ్రూూ%) లాంటి. క్రూరమైన సంస్థలని చట్టాలను తీసుకువచ్చి హక్కు ల కోసం ఉద్య మించే ప్రజలను విప్లవోద్యమ పోరాటాలను అణచివేస్తోంది. గత ఏడాది కాలం గా ఛత్తీస్ ఘడ్ అడవులు ఆదివాసి ప్రజలపై గ్రామాలపై డ్రోన్ల ద్వారా బాంబు దాడులు చేస్తూ అమాయకుల పై రాజ్యం చేస్తున్న అధర్మ యుద్ధంతో చరిత్రలో నిలిచిపోయేలా అడవుల్లో ఆకాశం నుంచి జనావాసాలను లక్ష్యంగా చేసుకొని బాంబు దాడులతో ఆదివాసీ ప్రజల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నారు. ఆదివాసి త్యాగాలతో రక్తసిక్తమవుతున్న అడవులలో ప్రభుత్వా లు రహదారులు వేస్తూ అడవులను ఖాకీమయం చేసి అపారమైన ప్రకృతి వనరులను తరలిస్తున్నాయి. అడవుల్లో ఆదివాసి హక్కులను హుళక్కి చేస్తూ కొత్త చట్టాలను రూపొందించాయి. దేశవ్యాప్తంగా పోరాడుతున్న ప్రజలకు అండగా నిలుస్తూ తమ సంఘీభావంతో ఉద్యమాలు నిర్వహించాల్సిందిగా కార్మిక కర్షక విద్యార్థి మేధావి మహిళా సంఘాలకు పిలుపునిస్తూ నూతన ప్రజాస్వామిక విప్లవ విజయానికై పోరాడుదాం అంటూ పత్రికలకు లేఖన విడుదల చేశారు.

## ...వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఓటరు స్లిప్పుల పంపిణీ చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో ఉంటుందని, రిసిప్షన్ కేంద్రం నల్గొండలో వుండనున్నట్లు ఆయన అన్నారు. రూట్ల ఏర్పాటుకు కార్యాచరణ చేసి, రవాణా ప్రణాళికా చేయాలన్నారు. బందోబస్తు చర్యలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీరామ్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, ఎస్డీసి రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్ లు మదన్ గోపాల్, రాంబాబు, సత్యనారాయణ, ఎంవిఐ వెంకట రమణ, ఎస్బి ఇన్స్పెక్టర్ సతీష్, ఎన్ఐసి కోఆర్డినేటర్ రాం ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యం దిశగా అడుగులు వేయాలి



**మహబూబాబాద్/పాఖాల్ కొత్తగూడ/ మే 16/ అక్షరం న్యూస్:** గిరిజన విద్యా ర్థులు లక్ష్యం దిశగా అడుగులు వెయ్యా లని మహబూబాబాద్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ మంకిడి ఎర్రయ్య అన్నారు. కమిషనర్ అఫ్ ట్రైబల్ వెల్ఫేర్ హైదరా బాద్ ఆదేశాల మేరకు గురువారం కొత్తగూడ మండల కేంద్రంలో గిరిజన సంక్షేమ బాలుర క్రీడా పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు తోలేం దేవదాస్ ఆధ్వర్యంలో గిరిజన బాల బాలికల విద్యార్థులకు ప్రత్యేకంగా 15 రోజుల వేసవి క్రీడా శిబిరన్ని డిప్యూటీ డైరెక్టర్ ఎర్రయ్య ముఖ్య అతిధిగా పాల్గొని క్రీడాలను ప్రారంభించి ఈ సందర్బంగా ఎర్రయ్య మాట్లాడుతూ....ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, లక్ష్య సాధనతో కష్టపడితే విజయ సాధించవచ్చని కష్టం,ఇష్టం, ప్రతిభ కనబడితేనే విద్యార్థులకు విజయావ కాశాలు దక్కుతాయిని, విద్యార్థి దశ నుంచే ఉన్నత విలువలతో కష్టపడి మంచి స్థాయికి ఎదగాలని భవిష్యత్తుకు ఆసరాగా నిలిచి ప్రతిభావంతులు గా నిలవాలని, విద్యార్థులు అనుకున్నది సాధించాలంటే మనస్సును అదుపులో ఉంచి పాఠశాల స్థాయి నుంచే ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి సాధనకు కృషిచేసి మంచి నైపుణ్యం ద్వారా లక్ష్యం సాధించి, ప్రతిభావంతులుగా నిలవాలని, విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా దృఢ సంకల్పంతో వాటిని అధిగమించి ఆసక్తి ఉన్న రంగాలలో ముందుకు సాగ డం ద్వారా మంచి ప్రతిభావంతులు కావచ్చని వేసవి క్రీడా శిబిరన్ని విద్యా ర్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం లో ఏ సి ఏం ఓ ఈరులాల్, ఏ టి డి ఓ భాస్కర్, క్రీడా అధికారి మోహన్, ప్రధానోపా ధ్యాయులు దేవదాస్,పి డి లు వెంకన్న, కొమ్మలు, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలి



**భద్రాద్రి కొత్త గూడెం/కొత్తగూడెం /మే 16/అక్షరం న్యూస్ :** రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించిన శ్రీ లక్ష్మీ ప్రసన్న ఫెర్టిలైజర్, సీడ్స్ వారిపై కఠిన చర్యలు తీసుకొని వారి లైసెన్స్ ను రద్దు చేసి, అమాయక రైతులను మోసం చేసిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ గురువారం రైతులతో కలిసి జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ పాల్వంచ మండల పరిధిలోని కోడిపుంజులవాగు గ్రామానికి చెందిన సుమారు నలభై మంది రైతులకు పాల్వంచ పట్టణానికి చెందిన శ్రీ లక్ష్మీ ప్రసన్న ఫెర్టిలైజర్,సీడ్స్ యజమాని వద్ద రబీ సాగుకు డిసెంబర్ నెలలో విత్తనాలు కొనుగులు చేశారని షాప్ యజమాని 40 బస్తాలకు పైగా వరి పండుతాయని చెప్పి విక్రయించదని పంట చేతికి వచ్చేసరికి 15 బస్తాలు కూడా చేతికి రాలేదని విషయాన్ని యజమాని దృష్టికి రైతులు తీసుకొని వెళ్ళగా సర్వే చేయించి పంట నష్టం అంచనా వేయించి నష్టపరిహారం అందజేస్తామని మాయమాటలు చెప్పి నెలలు గడుస్తున్న నేటికీ నష్టపరిహారం అందజేయాలేదని తక్షణమే జిల్లా అధికారులు స్పందించి అమాయక గిరిజన రైతులను మోసం చేసిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకొని,రైతులను ఆదుకోవాలని కోరారు. తేజవాత్ సాద్,తేజావాత్ మంగా,అజ్మీరా కృష్ణ,భూక్యాబాలు, అంగోత్ మోతీలాల్, మంగ్యా తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రారంభమైన బీరప్ప మహంకాళి ఉత్సవం



**చొప్పదండి /కరీంనగర్,మే 16 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలో బీరప్ప మహంకాళి ఉత్సవము లు ఘనంగా ప్రారంబమైనాయి. కురుమ కులస్తులు తమ ఆరాధ్య దైవం అయిన బీరప్ప మహంకాళి ఉత్సవము లను ఎంతో గొప్పగా జరుపుకుంటారు. అందులో భాగంగా ఈ సంవత్సరము మే నెలలో ఈ ఉత్సువములను జరుపుకుంటున్నారు. ఈ యొక్క ఉత్సవాలు తొమ్మిది రోజుల పాటు అట్టహాసంగా జరుగుతాయి. మొదటి రోజు అయిన మే 16 గురువారం రోజున పోషమ్మ బోనాలతో ప్రారంభమై,17 వ తేదీ శు క్రవారం రోజున పాలాభిషేకం ( పాలు నెయ్యి ), 18 వ తేదీ శనివారం రోజున గంగా బోనం, 19 వ తేదీ ఆదివారం రోజున సుంకు పట్టుట బోనాలు, 20 వ తేదీ సోమవారం రోజున లగ్గం పట్నం, 21 వ తేదీ మంగళవారం రోజున జోగు తిరుగుట, బోనాలు,22 వ తేదీ బుధవారం రోజున నాగవెల్లి పట్నం, 23 వ తేదీ గురువారం రోజున ఎట్టి మల్లెలు, 24 వ తేదీ శుక్రవారం రోజున గారడి వేషం లు జరుగును. ఈయొక్క ఉత్చావాలలో పట్టణంలోని కురుమ కులస్తులందరూ ఏంతో భక్తి శ్రద్దలతో కుటుంబ సమేతంగా ఒక పెద్ద పండుగ లాగా జరుపుకుంటారు. ప్రతి ఒక్కరూ వారి వారి బంధువులను కూడా ఆహ్వానించి ఎంతో వైభవం గ బీరప్ప ఉత్సువములను జరుపుకుంటారు

## ఇవిఎం యంత్రాలను భద్రపర్చిన స్ట్రాంగ్‌రూమ్‌లను

# నిరంతరం పర్యవేక్షించాలి





**- ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

**ఖమ్మం/ తల్లాడ మే 16 (అక్షరంన్యూస్):** ఇవిఎం యంత్రాలను భద్రపర్చిన స్ట్రాంగ్ రూమ్ లను నిరంతరం పర్యవేక్షించాలని ఖమ్మం పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం రిటర్నింగ్ అధికారి ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించి, స్ట్రాంగ్ రూమ్ పర్యవేక్షణపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, అశ్వారావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ ప్రక్రియ శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతుందని, ఈ అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి పోలైన ఈవీఎం యంత్రాలను స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చామని అన్నారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద 3 అంచెల పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశామని, అనుమతి లేకుండా ఎవరు లోపలికి వచ్చే వీలు లేదని అన్నారు. స్ట్రాంగ్ రూమ్ పూర్తి కవరేజతో సిసి కెమేరాలు ఏర్పాటు చేశామని, వీటిం ద్వారా స్ట్రాంగ్ రూమ్ లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని అన్నారు. రిటర్నింగ్ అధికారి స్ట్రాంగ్ రూములకు వేసిన సీల్ లను పరిశీలించి సంబంధిత రిజిస్టర్ లో సంతకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా భూగర్భ జలశాఖ అధికారి శ్యామ్ ప్రసాద్, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, సిబ్బంది హుస్సేన్, భద్రత అధికారులు, అధికారులు, తదితరులు వున్నారు.



## నర్సాపూర్‌లో నిరసన సెగ...

**- ఎమ్మెల్యే సునీతా రెడ్డి ఆధ్వర్యంలో**

**మెదక్ బ్యూరో, నర్సాపూర్, మే 16(అక్షరం న్యూస్):** నర్సాపూర్ చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధనాలపై నిరసన తెలుపుతూ దొడ్డు వడ్లకు 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ....నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం నుండి వండలాదిగా తరలి వచ్చి అధికార కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గప్ప గారి అశోక్ గౌడ్, వైస్ ఛైర్మన్ నయీామ్ ఉద్దిన్గ్ గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, పట్టణ అధ్యక్షుడు పంబాల బిక్షపతి, సింగయపల్లి గోపి, మండల అధ్యక్షుడు బోగా శేఖర్, శివంపేట్ మండల అధ్యక్షుడు రమణా గౌడ్, హత్నూర ఎంపీపీ నర్సింలు మండల పార్టీ అధ్యక్షులు రైతు మండల పార్టీ అధ్యక్షులు ఎంపీపీలు జెడ్పీటీసీలు నాయకులు పార్టీ కార్యకర్తలు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## రైతుల సంక్షేమం కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం..

**- జిల్లా కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్**

**ఖమ్మం/ వైరా మే 16 (అక్షరంన్యూస్):** రైతుల సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని బీఆర్ఎస్ భజన బ్యాచ్ గగ్గోలు చూస్తుంటే గుర్తొచ్చి పిల్లను వెక్కిరించిందట అనే సామెత గుర్తుకువస్తోందని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ అన్నారు. కొనిజర్ల మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశములో మాట్లాడుతూ... కల్వకుంట్ల చంద్రశేఖరరావు పదేళ్ల పాలనలో ధాన్యం తడిస్తే కొనే దిక్కులేదని అకాల వర్షాలతో పంట నష్టం జరిగితే పైసా సాయం లేదన్నారు పంటల బీమా పథకం లేదు వరి కుప్పలపై రైతులు గుండెలు పగిలి చచ్చినా పట్టించుకున్న నాథుడు లేడు ఖమ్మంలో మిర్చికి ధర అడిగినందుకు గిరిజన రైతులకు బేడీలు వరంగల్ లో పత్తి రైతుల ఆత్మహత్యల గోస విన్నది లేదు ఎన్సీఆర్బీ నివేదిక ప్రకారం 8 వేలపై చిలుకు రైతులు మరణిస్తే ప్రభుత్వంలో చలనం లేదు రైతులకు ఎరువులు ఫ్రీ అని మోసం చేసి మొండి చేయి చూపితే తప్పు లేదు. 2018 ఎన్నికల మ్యానిఫెస్టోలో ఒక లక్ష రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చి 2023 ఆగస్టు వరకు దాని ఊసే ఎత్తకుండా ఎన్నికలు వస్తున్నాయని మొదలు పెట్టిన రుణమాఫీ రైతుకు చేరనే లేదన్నారు రైతులకు సంబంధించిన అన్ని సబ్సిడీలు బంద్ చేస్తే తప్పు లేదు. వరి వేస్తే ఉరేనని రైతులను బెదిరిస్తే అన్యాయం అన్నోడు లేడు కాంట కాడ దళారుల చేతివాటంతో క్వింటాలుకు 10 కేజీలు తరుగు పేరుతో దోచేసినా ఏనాడు పట్టించుకోని కేసీఆర్. సివిల్ సప్లై కార్పోరేషన్లో రూ.56 వేల కోట్ల అప్పుల పాలు చేసిన బీఆర్ఎస్ సర్కారు 24 గంటల ఉచిత విద్యుత్ పేరుతో ఒక వైపు స్కాములు మరోవైపు పది గంటలు కూడా నాణ్యమైన విద్యుత్ ఇవ్వని కేసీఆర్ ఇన్ని పాపాలు చేసి రైతుల పాలిట శాపాలుగా మారి ఇప్పుడు తగుదునమ్మా అని 100 రోజుల మా కాంగ్రెస్ పాలనలోనే రైతు భరోసా రూ.7,500 కోట్లు వేసి ఆగస్టు 15 లోపు రైతుకు రెండు లక్షల రుణమాఫీకి కార్యచరణ ప్రకటించినామన్నారు. వచ్చే పంట నుండి క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్నామని అకాల వర్షాలతో నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ.10 వేల పరిహారం ఇచ్చి పంటల బీమాకు



శ్రీకారం చుట్టి ప్రతి పంటకు మద్దతు ధర ఇవ్వడానికి సిద్ధమైన ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించడానికి మీకు ఎమైనా ఉందా అని ప్రశ్నించారు రైతు సంక్షేమం గూర్చి రైతుల పక్షాన ఆలోచించె పార్టీ కేవలం మా కాంగ్రెస్ పార్టీ అని ఒక రైతు బిడ్డగా ఒక కాంగ్రెస్ నాయకునిగా గర్వంగా చెబుతున్నా అన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల, గురుకులాల విద్యార్థులకు యూనిఫామ్ అందజేయడానికి

# ప్రణాళికాబద్ధ కార్యాచరణ చేయాలి





**- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

**ఖమ్మం /తల్లాడ మే 16 (అక్షరంన్యూస్):** ప్రభుత్వ పాఠశాలల, గురుకులాల విద్యార్థులకు యూనిఫామ్ అందజేయడానికి ప్రణాళికాబద్ధ కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో విద్యార్థుల యూనిఫామ్ అందజేతపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ వసతిగృహాలు, గురుకులాల్లో చదివే విద్యార్థులందరికీ యూనిఫామ్ అందజేయాడానికి విద్యాశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖలు సమన్వయం తో పనిచేయాలన్నారు. జిల్లాలో మొత్తం 2,48,837 మంది విద్యార్థులు ఉండగా, ఇందులో 1,15,980 మంది బాలురు, 1,32,857 మంది బాలికలు ఉన్నారన్నారు. మహిళా గ్రామైక్య సంఘాలతో యూనిఫామ్ కుట్టడానికి కార్యాచరణ చేయాలన్నారు. ప్రతి విద్యార్థి కొలతలు తీసుకొని, అందుకు తగ్గట్టుగా యూనిఫామ్ తయారు కావాలన్నారు. 1185 మంది మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులను యూనిఫామ్ లు కుట్టడానికి గుర్తించామన్నారు. పాఠశాలల్లోనే కుట్టు కేంద్రాలు ఏర్పాటు చేసి, నిర్ణీత సమయంలోగా యూనిఫామ్ లు అందేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, డిఆర్డీఓ సన్యాసయ్య, డిఇఓ సోమశేఖరశర్మ, ఏపిడి నూరొద్దీన్, ఆర్ఎంఓ రాజశేఖర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరిస్తూ మతిభ్రమించి మాట్లాడుతున్న కేసీఆర్




**-బిఆర్ఎస్ ఎన్ని ధర్నాలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు**
**-కాంగ్రెస్ పై ప్రజాదారణ చూసి ఓర్వలేకపోతున్న కేసీఆర్**
**-పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవదు**
**-పది సీట్లలో డిపాజిట్ గల్లంతు**
**-సన్న బియ్యం పేద ప్రజలకు పంచాలనె కాంగ్రెస్ ముఖ్య ఉద్దేశం**
**-పార్లమెంట్ నియోజకవర్గ కో కన్వీనర్ కామినేని చక్రధర్ రెడ్డి**

**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ మే 16 (అక్షరం న్యూస్):** రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరిస్తూ కెసిఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నాడని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ని ధర్నాలు చేసిన తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ కో కన్వీనర్ కామినేని చక్రధర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సిరిసిల్ల ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులు పండించే సన్న రకం ధాన్యాన్ని క్వింటాల్కు 500 రూపాయలు బోనస్ ఇస్తామని అన్నారు. దానిని రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కెసిఆర్ వక్రీకరిస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో నిరసనలు ధర్నాలు చేయించడం సిగ్గుచేటని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ పాలనలో వరి వేస్తే ఉరే అన్న కెసిఆర్ ఇప్పుడు కపట ప్రేమ వలకబోస్తూ రైతుల మెప్పు పొందాలని చూస్తున్నాడని ఆరోపించారు. పదవి కోల్పోవడంతో కెసిఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో తడిసిన వడ్లను చురుకుగా కొనుగోలు చేస్తున్నామని ఇప్పటికీ 90 శాతం పూర్తయిందని అన్నారు. కెసిఆర్ పాలనలో బార్ధాన్ లేదని సుతిలి లేదని వాహనాలు దొరకడం లేదని అనేక రకాలతో వడ్ల కొనుగోలు నిలిపివేసిందని విమర్శించారు. ఏకకాలంలో రైతులకు 750 కోట్ల రూపాయల రైతుబంధు ఖాతాలో వేసిందని హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించలేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో తెలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పై ప్రజాదారణ చూసి కేసిఆర్ ఓర్వలేకపోతున్నాడని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు కూడా గెలవదని 10 స్థానాల్లో డిపాజిట్ కోల్పోతుందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, గోనె ఎల్లప్ప, అన్నల్దాసు భాను, గొల్లపల్లి పరుశరాములు, నక్క నరసయ్య, సత్తు శ్రీనివాసరెడ్డి, మల్లారపు తిరుపతి, మారుపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు మారనున్న నార్సింగి మున్సిపాలిటీ రాజకీయం

**- పార్లమెంట్ ఎన్నికలు ముగియడంతో పదును పెంచుతున్న కాంగ్రెస్, బీఆర్ ఎస్‌లు**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 16 / అక్షరం న్యూస్ :** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని గండిపేట్ మండలం నార్సింగి మున్సిపాలిటీలో రాజకీయ ముఖచిత్రం రెండు రోజుల్లో మారనుంది. పార్లమెంట్ ఎన్నికలు ముగియడంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు వారి ఆలోచనలకు పదును పెంచాయి. మున్సిపల్ చైర్మెన్‌పై అవిశ్వాస తీర్మాణానికి ముహూర్తం ఈ నెల 18 వ తేదీన ఖరారు అయ్యింది. దీంతో స్థానికంగా అందరూ అవిశ్వాసం రోజు కోసం ఎదురు చూస్తున్నారు. ఇటీవల మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్లకు వ్యతిరేకంగా రంగారెడ్డి జిల్లా కలెక్టరు అవిశ్వాస తీర్మాణంపై సమావేశం ఏర్పాటు చేయాలని 12 మంది కార్పొరేటర్లు కోరారు. మొత్తం 18 మంది కౌన్సిలర్లు మున్సిపాలిటీలో ఉండగా, 12 మంది ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో ఉండగా కౌన్సిలర్ పత్తిప్రవీణ్ కాంగ్రెస్‌లో చేరడంతో 13 మంది కౌన్సిల్ సభ్యులు అయ్యారు. దీంతో అవిశ్వాసానికి కావాల్సిన 13 మంది మెజారిటీ సరిపోయినట్లయ్యింది. కాగా ఇప్పటికే మెజారిటీ కౌన్సిలర్లు గోవా ట్రిప్కు వెళ్లినట్లు సమాచారం. ఈ మేరకు సమావేశంకు నేరుగా గోవా నుంచే వచ్చి హాజరయ్యేలా పావులు కదుపుతున్నారు. దీంతో 18 వ తేదీన అవిశ్వాస తీర్మాణం నెగ్గుతుందో లేదో తేలిపోనుంది.

## వర్షాల కారణంగా ప్రజలు ఇబ్బందులు

**- పడకుండా చర్యలు : డీసీ రవికుమార్**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 16 / అక్షరం న్యూస్ :** వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ అన్నారు. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన వర్షం రెండు గంటల పాటు ఏకధాటిగా కురువడంతో సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాలు వర్షపునీటితో నిండిపోయాయి. దీంతో రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు అప్రమత్తమయ్యారు. సర్కిల్ పరిధిలోని పలు లోతట్టు ప్రాంతాలను సర్కిల్ డీసీ సందర్శించి పరిశీలించారు. వర్షపునీరు నిలువకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడినా తమకు తెలియజేయాలని, సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరిస్తామని తెలిపారు.

## మంచినీటిని రోజు విడిచి రోజు సరఫరా చేయాలి

**- కార్పొరేటర్ బుర్ర సాయి సాగర్‌గౌడ్**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 16 / అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 20 వ వార్డులో మంచినీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వార్డు కార్పొరేటర్ బుర్ర సాయిసాగర్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు జలమండలి మేనేజర్‌ను కలిసి సమస్యను వివరించి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ గతంలో రోజు విడిచి రోజు నీరు సరఫరా అయ్యేదని, ఇప్పుడు సరఫరా కావడం లేదన్నారు. వారానికి ఒకసారి నీటిని సరఫరా చేస్తున్నారన్నారు. దీంతో ప్రజలు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటిని రోజు విడిచి రోజు సరఫరా చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు అధికారులు సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.